
జగిత్యాల రూరల్: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత

సారంగాపూర్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాజిరెడ్డికి మద్దతుగా ప్రచారం

- ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

జగిత్యాల రూరల్/సారంగాపూర్, మే 1: జగిత్యాల రూరల్ మండలం హబ్సీపూర్, కల్లెడ గ్రామాల్లో బుధవారం నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డి గోవర్ధన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, మాజీ సర్పంచులు మారు రాజేశ్వర్‌రెడ్డి, బోనగిరి నారాయణ, నాయకుడు నక్కల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు పెంబట్ల, కోనాపూర్, లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి, బీర్‌పూర్ మండలం చిన్నకొల్వాయి, కోమన్‌పల్లి, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొల్ముల రమణ, ఎంపీటీసీ సృజన-సుశిన్, నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నారపాక రమేశ్, శీలం రమేశ్, శ్రీనివాస్ రావు, గంగాధర్, గాజర్ల రాంచంద్రం గౌడ్, నల్ల మైపాల్ రెడ్డి, సుధాకర్ రావు, రామారావు, నర్సింహ రెడ్డి, సాయిలు, గంగారెడ్డి, మెరుగు రాజేశం, మారుతి, రాజన్న, అగస్టిన్, సంతోష్, రవి కుమార్, నర్సయ్య, కోల శ్రీనివాస్, తాడుక మల్లేశ్, శీలం రవి, హరీశ్, శ్రీనివాస్, సతీశ్, నర్సయ్య, చంద్రప్రకాశ్, మల్లేశ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మిర్చిలు చేస్తున్న యువకుడిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, మే 1: కాంగ్రెస్ పాలనను చూసి ప్రజలు విసిగిపోయారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని వేములవాడ రోడ్డు కూరగాయల మార్కెట్‌లో బుధవారం ఆయన బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ అబద్ధపు హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల దృష్టిని మరల్చేందుకు రిజర్వేషన్ల నాటకం ఆడుతున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మైనార్టీ అధ్యక్షుడు ఫహీమ్, కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, గందం గంగాధర్, సజ్జు, కో ఆప్షన్ సభ్యుడు అన్వర్, నాయకులు నగేశ్, సురేందర్, వినోద్, అతిక్, రహీంపాషా, రహీం, అమేర్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

జగిత్యాల రూరల్, మే 1: మండలంలోని అంతర్గాం, వడ్డెరకాలనీ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో రమాదేవి పరిశీలించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూలీలకు వివరించారు.

కొప్పులను భారీ మెజార్టీతో గెలిపించాలి

వెల్గటూర్: రాజక్కపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కొప్పుల సతీమణి స్నేహలత

వెల్గటూర్, మే 1: పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి కొప్పుల స్నేహలత కోరారు. రాజక్కపల్లి గ్రామంలో బుధవారం ఆమె స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కునమల్ల లక్ష్మీలింగయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, అల్లం దేవమ్మ, బీఆర్ఎస్ నాయకులు చల్లూరి రాంచందర్‌గౌడ్, జూపాక కుమార్, గంగుల నగేశ్, బాలసాని రవి, ద్యావనపల్లి ఎల్లయ్య, కొప్పుల సురేశ్, మూగల సత్యం, పెద్దూరి భరత్, బాలసాని సత్యం, దొరిశెట్టి మల్లేశం, మోత్కురి శేఖర్, విజయలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి, మే 1: మండలంలోని లక్ష్మీపూర్, దమ్మన్నపేట, ఆత్మకూర్ గ్రామాల్లో కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జలంధర్, ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ సత్యం, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు రమేశ్, రవీందర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: లక్ష్మీపూర్‌లో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న ఈశ్వర్ తనయ నందిని

బాజిరెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మల్లాపూర్, మే 1: లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపునకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పిలుపునిచ్చారు. మండలంలోని రేగుంట, సాతారం గ్రామాల్లో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్తా సైనికుడిలా పని చేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లో అధైర్యపడొద్దని, అన్ని విధాలుగా పార్టీ తరపున అండగా ఉంటానని స్పష్టం చేశారు. సమావేశంలో జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల, మే 1: పట్టణంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం విద్యుత్ ఉద్యోగులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు సత్యనారాయణ, గంగారాం, తిరుపతి, రవీందర్, నగేశ్‌కుమార్, మనోహర్, ఆంజనేయ రావు, రఘుపతి, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

కొడిమ్యాల, మే 1: రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు అన్నారు. కొడిమ్యాల సింగిల్ విండో పరిధిలోని కొడిమ్యాల, రామకిష్టాపూర్, కొండాపూర్, నాచుపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సీఈవో వొడ్నాల గంగాధర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న రాజనర్సింగరావు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All
CHANGE OF NAME
★ I, MARRIPELLY NARAYANA S/O. MARRIPELLY YELLAIAH , R/O. 7-3-231, VIJAYAPURI , JAGITYAL, TS. HENCEFORTH SHALL BE KNOWN AS MARRIPELLI NARESH S/O. MARRIPELLI YELLAIAH.
NT-327812
★ I, PALAKURTHI VINITHA, R/O. 5-57/1, AILAPUR, KORUTLA , JAGITYAL, TS. I HAVE CHANGED AFTER MARRIAGE MY NAME AS KODIMYALA LATHIKA W/O. KODIMYALA HARI PRASAD.
NT-327812
★I, BOGA SANTOSH KUMAR S/O. BHEEMARAJAM, R/O. 1-6-71/1/B, DWARAKA NAGAR, JAGITYAL, TS. HENCEFORTH SHALL BE KNOWN AS BOGA SANTHOSH KUMAR S/O. BOGA BHEEMARAJAM.
NT-327812
★I, BOLISETI NARESH KUMAR S/O. BOLISETI PEDDA DAMMAIAH , R/O. 5-23, THATIPELLI, JAGITYAL, TELANGANA. I HAVE CHANGED MY NAME AS BOLISHETTI NARESH S/O. BOLISHETTI DHARMAIAH.
NT-327812
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యేలు సుంకె, రసమయి

రోడ్ షోకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

వినోద్‌కుమార్ రోడ్ షోకు విశేష స్పందన

కొడిమ్యాల, మే 1: కొడిమ్యాలలోని అంగడి బజార్‌లో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం రోడ్ షో నిర్వహించారు. కాగా, రోడ్ షోకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో మానకొండూర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, సుంకె రవి శంకర్, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, యూత్ మండలాధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి, కొత్తూరి స్వామి, అంకం రాజేశం, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

కథలాపూర్: అంబారిపేటలో ద్విచక్ర వాహనదారుడిని ఓటు అభ్యర్థిస్తున్న మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు

కొడిమ్యాల: అప్పారావుపేటలో ఉపాధి కూలీలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

మేడిపల్లి: దేశాయిపేటలో మాట్లాడుతున్న జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు

మల్యాల/కొడిమ్యాల, మే 1: మల్యాల, కొడిమ్యాల మండలాల్లోని పలు గ్రామాల్లో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా బుధవారం పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్‌తో గ్రామాల అభివృద్ధి సాధ్యమని ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు గడ్డం రాజేశం, జనగం శ్రీనివాస్, పోచంపల్లి రాజమల్లయ్య, చందు, శివకుమార్, శ్రీనివాస్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, కొడిమ్యాల మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, మాజీ సర్పంచ్ గరిగంటి మల్లేశం, నాయకులు రేకులపల్లి తిరుపతిరెడ్డి, మల్లేశం, తోకల రవి, మహేశ్ పాల్గొన్నారు.

మేడిపల్లి, మే 1: భీమారం మండలం దేశాయిపేటలో ఉపాధిహామీ పని ప్రదేశంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు కూలీలతో మాట్లాడారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నమనేని రమ్య, అజిత్‌రావు, మాజీ సర్పంచ్ నాంచారి స్వప్న, రాజేందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు రఘుపతిరెడ్డి, గంగారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దురిశెట్టి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, మే 1: అంబారిపేట గ్రామంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వర్ధినేని నాగేశ్వర్ రావు, కల్లెడ శంకర్, చీటి విద్యాసాగర్‌రావు, వేముల గంగరాజం, కరిపె సత్యం, పడిగల తిరుమలేశ్, నాగరాజు, శ్రీరాముల ప్రకాశ్, రాయమల్లు, రాజేందర్, ఎల్లయ్య, శ్రీకాంత్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

మెట్‌పల్లి: కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న హమాలీ కార్మిక సంఘం నాయకులు

జగిత్యాల/సారంగాపూర్/మల్యాల/కొడిమ్యాల/పెగడపల్లి/మెట్‌పల్లి/ కోరుట్ల/ మేడిపల్లి/ వెల్గటూర్/ ఇబ్రహీంపట్నం, మే 1: జిల్లా వ్యాప్తంగా బుధవారం ఆయా రంగాల కార్మికులు మే డే ఘనంగా జరుపుకొన్నారు. జగిత్యాలలోని ఎల్ఐసీ కార్యాలయ ఆవరణలో ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జగిత్యాల శాఖ అధ్యక్షుడు ఆమందు రాజ్ కుమార్, చుక్క గంగారెడ్డి, అక్కినపెల్లి చంద్రశేఖర్, ఉద్యోగుల సంఘం నాయకుడు రాంప్రసాద్, రిటైర్డ్ ఎంఈవో అశోక్, రౌతు నర్సయ్య, రాజారెడ్డి, రాజేశం, పుల్కం జలపతి, ఆనంద్ రెడ్డి, పుల్లూరి ఆంజనేయులు, తాటికొండ వినయ్, నల్ల మనోహర్, రవి, సతీశ్, సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు. స్థానిక గోవిందపల్లె చౌరస్తాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు వెన్న మహేశ్, ముక్రం, అథిక్, అక్రం, కోరుకంటి శ్రీనివాస్, రాజు, శంకర్ ఆసిఫ్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని బీట్ బజార్‌లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండీ ముక్రం కార్మిక జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో అతీక్, ఎండీ ఇస్మాయిల్, అంకం అనసూయ, లక్ష్మి, రాధ, ఓరుగంటి శ్రీను, లక్ష్మణ్, వెంకటి, అల్తాఫ్, కార్మికులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్, మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి, మేడిపల్లి, వెల్గటూర్, ఎండపల్లి, కోరుట్ల మండలాల్లోని గ్రామాల్లో, మెట్‌పల్లి, కోరుట్ల పట్టణాల్లో గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజన, పారిశుధ్య, హమాలీ, ఇతర రంగాల కార్మికులు కార్మిక జెండాను ఎగురవేశారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో కార్మిక సంఘం నాయకులు పులి మల్లేశం, శాంతయ్య, రేగుంట లచ్చయ్య, రాజం, గంగాధర్, నిర్మల, గంగమ్మ, లక్ష్మి, జగ్గయ్య, రాజేశ్వరి, మల్యాలలో కొక్కుల శాంతమ్మ, లలిత, జయశ్రీ, విజయ, పద్మ, లక్ష్మి, కమల, హన్మాండ్లు, లక్ష్మణ్, రఘుబాబు, దశరథం, శంకరయ్య, రాంచంద్రం, ఇమామ్, లాల్‌మహ్మద్, అనిల్, కొడిమ్యాలలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షురాలు నవీన, పెగడపల్లిలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్, నాయకులు పెద్ది రమేశ్, శనిగరపు ప్రవీణ్, సురేశ్, శేఖర్ రాము, రమేశ్, అంజయ్య, సంజీవ్, రాజయ్య, చంద్రయ్య, శంకర్, లచ్చయ్య, నర్సయ్య పాల్గొన్నారు. మెట్‌పల్లిలో హమాలీ సంఘం నాయకులు రాజయ్య, మల్లయ్య, సురేశ్, సంపత్, నర్సయ్య, మౌలానా, ఉస్మాన్‌అలీ, సంతోష్, రాంచందర్, భూమయ్య, గౌరమ్మ, రాజు, రామలక్ష్మి, ఐలయ్య, రాయమల్లు, కోరుట్ల పట్టణంలో సీపీఐ, సీఐటీయూ నాయకులు సుతారి రాములు, వంశీ, చాంద్‌పాషా, గంగారాం, రవి, సాయిలు, ముత్తయ్య పాల్గొన్నారు. మేడిపల్లిలో నాయకులు ఎర్దండి భూమయ్య, ఎదులాపురం దుబ్బ రాజం, మొనుగూరి హన్మంతు, రాంపెల్లి రవీందర్, ఎదులాపురం గంగారాజం పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లిలో నాయకులు తరల్ల చంద్రయ్య, కాష నందయ్య, లక్ష్మీకాంతం, పులి ఎల్లయ్య, మోకెనపల్లి శంకరయ్య, లచ్చయ్య, చంద్రయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. కోరుట్ల మండలంలో నాయకులు సీతక్క, సురేశ్, భీమన్న, నరేందర్, బీడి కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంతో పాటు గోదూర్‌లో నాయకులు గోదూరు మురళి, వేముల లింగారెడ్డి, కోటగిరి వెంకటస్వామి, నల్ల తిరుపతిరెడ్డి, ఎడపల్లి స్వామి, కోటగిరి చైతన్య, తేలుకంటి గంగాధర్, వంశీ, రహీం పాల్గొన్నారు.

దుబాయ్‌లో జగిత్యాల వాసి ఆత్మహత్య

జగిత్యాల రూరల్, మే 1: మండలంలోని పొరండ్ల గ్రామానికి చెందిన బైర రంజిత్ (34) మూడేళ్ల క్రితం ఉపాధి కోసం దుబాయ్ వెళ్లాడు. అక్కడ కంపెనీలో పని సరిగ్గా లేకపోవడం, జీతం తక్కువ రావడంతో బయట దొరికిన పనులు చేసేవాడు. గల్ఫ్ వెళ్లడానికి చేసిన అప్పులు ఎక్కువ కావడంతో పాటు అనారోగ్యానికి గురయ్యాడు. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన రంజిత్ దుబాయ్‌లోని అజ్మాలో నివాసం ఉంటున్న గదిలో సోమవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రంజిత్‌కు భార్య లలిత, కూతురు మనుశ్రీ, కొడుకు మన్విత్ ఉన్నారు. రంజిత్ మృతదేహం స్వదేశానికి పంపించాలని లీగల్ డాక్యుమెంట్లు దుబాయ్‌లోని గల్ఫ్ సంక్షేమ సంఘం ప్రతినిధులకు పంపినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మెట్‌పల్లి, మే 1: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మెట్‌పల్లి సబ్ కోర్టు ఇన్‌చార్జి, సీనియర్ సివిల్ జడ్జి ప్రసాద్ సూచించారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో బుధవారం మేడే సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు ఎల్కుల రాంబాబు, సంయుక్త కార్యదర్శి రాంపల్లి జగన్, న్యాయవాదులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలి

కథలాపూర్, మే 1: పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని విద్యాశాఖ జిల్లా సెక్టోరియల్ అధికారి రాజేశ్ తల్లిదండ్రులను కోరారు. పోసానిపేట గ్రామంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవో ఆనంద రావు, నోడల్ ఆఫీసర్ లోకిని శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం అర్జున్, హెచ్ం గుండేటి రవికుమార్, వేణుగోపాల్, సీఆర్ పీలు గణేశ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

పెగడపల్లి, మే 1: ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు తాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ, ఇతర సౌకర్యాలు కల్పించాలని జడ్పీ సీఈవో రఘువరన్ సిబ్బందిని ఆదేశించారు. సుద్దపల్లి గ్రామంలో బుధవారం ఆయన ఉపాధి పనులతో పాటు కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ, వేసవిలో కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించాలని, కొత్త పనులకు పంచాయతీల్లో తీర్మానాలు చేయాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఈజీఎస్ ఏపీవో అనిల్ కుమార్, కార్యదర్శి నదీంహుస్సేన్ పాల్గొన్నారు.

వేసవి ఉచిత క్రీడా శిక్షణ శిబిరం

వెల్గటూర్, మే 1: ఎండపల్లి మండలం గుల్లకోట జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో హ్యాండ్ బాల్, బేస్ బాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు పీఈటీ మహేశ్, సీనియర్ క్రీడాకారుడు సాయికుమార్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

గొల్లపల్లి, మే 1: గొల్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు జగన్ సెల్ 96767 35033, బుచ్చిరెడ్డి సెల్ 95531 06677, ఉమేశ్ సెల్ 94913 67584, చందు సెల్ నంబర్ 91219 81566లో సంప్రదించాలని కోరారు.

రైతులకు అవగాహన

ధర్మపురి, మే 1: సేంద్రియ ఎరువుల వాడకంతో నేలలో సారం పెరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పొలాస కళాశాల ప్రొఫెసర్లు రైతులకు సూచించారు. దొంతాపూర్ గ్రామంలో బుధవారం ప్రత్యేక శిబిరం నిర్వహించి, రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు సాయికుమార్, సంపత్, సౌజన్య, ఎల్లా గౌడ్, రత్నాకర్, ప్రజ్ఞ పాల్గొన్నారు.

ఎంపీటీసీలను వేదికపైకి ఆహ్వానించకపోవడం బాధాకరం

మెట్‌పల్లి రూరల్, మే 1: కోరుట్ల పట్టణ శివారులో బుధవారం జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ ఎంపీటీసీలను స్టేజీపైకి ఆహ్వానించకపోవడం బాధాకరమని ఆ పార్టీ నాయకుడు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండెల నగేశ్ పేర్కొన్నారు. దీనికి బాధ్యుడైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై ఏఐసీసీ ఇన్‌చార్జి మల్లికార్జున ఖర్గే, పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నిజామాబాద్ ఇన్‌చార్జి సుదర్శన్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కోడలిని కడతేర్చిన మామ

- నిద్రలోనే కత్తితో గొంతుకోసి ఘాతుకం
- సారంగాపూర్ మండలం కొత్తపల్లిలో దారుణం

మౌనిక (ఫైల్)

సారంగాపూర్, మే 1: కన్నబిడ్డలా చూసుకోవాల్సిన కోడలిని.. మామే కిరాతకంగా హతమార్చాడు. నిద్రలో ఉన్న ఆమెను కత్తితో గొంతుకోసి కడతేర్చాడు. సారంగాపూర్ మండలం కొత్తపల్లిలో బుధవారం తెల్లవారుజామున ఈ దారుణం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన మౌనిక (25)కు పక్కనే ఉన్న లచ్చనాయక్ తండా పంచాయతీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన ఆకుల తిరుపతితో ఏడేళ్ల క్రితం వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. తిరుపతి ఏడాది క్రితం ఉపాధి కోసం న్యూజిలాండ్‌కు వెళ్లాడు. త్